ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల
జిల్లా వార్తలు

5

శుక్రవారం 8 ఆగస్టు 2025

రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లపొదల తొలగింపు

ఆంధ్రజ్యోతి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల పొదలను హాజీపూర్ పోలీసులు తొలగించారు. రహదారుల భద్రతే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డుకు ఇరువైపుల చెట్ల పొదలను తొలగిస్తున్నట్లు హాజీపూర్ ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపారు. గురువారం మండల కేంద్రం నుంచి గుడిపేట శివారు బుగ్గ గట్టు వరకు ఎన్‌హెచ్ 63కి ఇరువైపుల విస్తరించి ఉన్న చెట్ల పొదలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చాంద్‌పాషా, కానిస్టేబుల్ దుమ్మల చంద్రశేఖర్, తిరుపతిలు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



దండేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

● కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అంటు వ్యాధులు సోకకుండా ప్రజలను వైద్యధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. గురువారం దండేపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. దండేపల్లిలో కస్తూర్బాగాంధీ బాలికలవిద్యాలయం, ద్వారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ధర్మ రావుపేటలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్ర తంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిఇంటికి శుద్ధ మైన తాగునీరు అందించే విధంగా చూడాల న్నారు. గ్రామాలోని నర్సరీ మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు.

వనమహోత్సవం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్‌వెంట తహసీల్దార్ రోహిత్ దేశ పాండే, ఎంపిడివో ప్రసాద్, ఎంపివో విజయ ప్రసాద్ ఆయాశాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పంతులుగా మారి పాఠాలు చెప్పి...

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అన్ని సంస్థల పరిపాలన పరమైన అంశాలపై బీజీగా ఉండే కలెక్టర్ కుమార్ దీపక్ ఉపాధ్యాయుడిగా మారారు. విద్యార్థులకు విద్యాబోధన అందించి, విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. గురువారం దండేపల్లి మండలం లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలను ఆయన ఆకస్మికంగా సదర్శించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

● ఆర్థిక సంవత్సరం ముగిసినా ప్రకటించని వైనం
● నాలుగు నెలలు గడుస్తున్నా కొలిక్కిరాని ప్రక్రియ
● ఐదు వేల కోట్ల మేర లాభాలు ఉంటాయని అంచనా
● 35 శాతం వాటా కోసం కార్మికుల పట్టు

సింగరేణి లాభాలపై స్పష్టత ఏదీ..?



మంచిర్యాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ గడించిన లాభాలను ప్రకటించడంలో తీవ్రజాప్యం జరుగుతోంది. ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగునెలలు గడుస్తున్నా యాజమాన్యం, ప్రభుత్వం లాభాలపై ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడంతో కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోలిండియాలో ప్రతీ త్రైమాసికానికి ఒకసారి లాభాలను ప్రకటిస్తుండగా, సింగరేణిలో మాత్రం ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నా ఇంకా కొలిక్కి రాకపోవడం గమనార్హం. వాస్తవానికి ఆర్థికసంవత్సరం ముగిసిన వెంటనే ఆడిట్ నిర్వహించి లాభాలను ప్రకటించాల్సి ఉంది. అయితే గత కొన్నేళ్లుగా లాభాల ప్రకటనకు ప్రభుత్వం ఆరేడు నెలల సమయం తీసుకుంటుంది. దీంతో అక్టోబర్ వరకు కార్మికులకు లాభాలవాటా చేతికి అందుతోంది.

69 మిలియన్ టన్నుల ఉత్పత్తి...

2024-2025 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి అన్ని ఏరియాల్లో కలిపి మొత్తంగా 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది. అంతకు ఏడాదితో పోల్చితే కొంతమేర ఉత్పత్తి తగ్గింది. 2023-2024లో 70.01 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగగా, గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా ఉత్పత్తిపై ప్రభావం చూపింది. అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం సాధించిన ఉత్పత్తిపై దాదాపు ఐదువేల కోట్ల నికర లాభాలు ఉంటాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏటేటా పెరుగుతున్న లాభాలు...

సింగరేణిలో ప్రతీ ఏటా ఉత్పత్తి లక్ష్యం మేరకు జరుగుతుండగా అదే స్థాయిలో నికర లాభాలను కూడా సంస్థ ఆర్జిస్తోంది. 2013-14లో రూ. 11928 కోట్లుగా ఉన్న అమ్మకాలు 123 శాతం వృద్ధితో గత ఏడాదికి రూ. 26607 కోట్లకు చేరుకున్నాయి. లాభాలు కూడా గరిష్ఠంగా 193 శాతానికి పెరిగాయి. 2013-14లో రూ.419కోట్లు నికరలాభం సాధించగా 2021-22నాటికి రూ. 1227కోట్ల రూపాయలను సంస్థ ఆర్జించింది. అలాగే 2023-24లో సంస్థ సాధించిన టర్నోవర్ పై కార్మికులు లాభాల వాటాకింద 33శాతాన్ని ప్రభుత్వం ప్రకటించింది. గత ఎనిమిదేండ్ల కాలంలో ప్రగతి బాటన పయనిస్తున్న కంపెనీ ఏటేటా తన లాభాలను పెంచుతూ వస్తోంది. ఇదిలా ఉండగా ఆర్థిక సంవత్సరం మార్చి నెలాఖరుతో ముగియగా గరిష్ఠంగా రెండు నెలల వ్యవధిలో లాభాలను ప్రకటించాల్సి ఉంది. అయితే గత... (తరువాయి 7లో)

మహిళలకు ఉపాధిని మెరుగుపర్చాలనే సేవా కార్యక్రమాలు

నస్పూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటు స్వశక్తితో ఎదగడానికి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల సత్యం అన్నారు. నస్పూర్ పట్టణంలోని రిటైర్డ్‌మెంట్ కాలనీలో గురువారం విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మహిళలకు ఉపాధికి సంబందించి స్వశక్తితో ఎదగడానికి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాంత సేవా ప్రముఖ్ రాజేందర్, మాతృశక్తి ప్రాంత సహసంయోజిక శ్రీవాణి విభాగం కార్యదర్శి అయోధ్య రవి, జిల్లా అధ్యక్షుడు రేవల్లి రాజలింగు, జిల్లా కార్యదర్శి వేముల రమేష్, శిక్షకురాలు కనకతార, జిల్లా సహకార్యదర్శి సంతోష్, జిల్లా కోశాధికారి విష్ణు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

చెన్నూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగచంద్రరావు విద్యార్థుల విద్య పురోగతిని, వారి హాజరు శాతాన్ని వివరించారు. కళాశాలకు మంజూరైన నిధులను ఉపయోగించడానికి అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టూడెంట్ కౌన్సిలర్ సందీప్‌కుమార్, అంజి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో వందేభారత్ రైలును నిలపాలి



రైల్వే జీఎంకు వినతిపత్రం ఇస్తున్న అజిరెడ్డి, రఘునాథ్,ముకేష్‌గౌడ్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేయాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాధ్ వెరబెల్లి, మున్సిపల్ మాజీ చర్మన్ గాజుల ముకేష్‌గౌడ్ కోరారు. గురువారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మంచిర్యాల రైల్వేస్టేషన్ ఎన్ఎస్‌జీ 3 కేటగిరిలో ఉందని, ఏడాదికి 23 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. మంచిర్యాల ప్రాంతం నుంచి 13 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నా వందేభారత్, ఇతర రైళ్లు నిలపడం లేదన్నారు. మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందే భారత్ రైలును నిలుపుదల చేయాలని కోరారు. అలాగే మంచిర్యాల నుంచి తిరుపతికి రైలును నడపాలని కోరారు. చెన్నయ్ సెంట్రల్ భగత్‌కి కోటి రైలుకు మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలన్నారు. మంచిర్యాలలోని హమాలీవాడ రైల్వే గేట్ వద్ద ఫుడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విన్నవించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జన్నారం, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో రెండో విడతకు అడ్మిషన్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాములు ఒక ప్రకట నలో తెలిపారు. కంప్యూటర్ ఆపరేటింగ్ 1, డ్రెస్ మేకింగ్ 1, టీఎంసీ మిషన్‌టెక్నీషియన్ 21, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ 11, వర్చువల్ అనాసిస్ అండ్ డిజైనర్ 21, ఇండస్ట్రియల్ రొబోటిక్స్ డిజిటల్ మార్కెటింగ్ 31, మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషిన్ టెక్నీషియన్ 28, మెకా నికల్ ఎలక్ట్రిక్ వెహికిల్ 7లో ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం

● బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, మాజీ ఎమ్మెల్సీ దేశ్‌పతి శ్రీనివాస్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మందమర్రిటౌన్, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, తాను కూడ మంత్రి అవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తెలిపారు. గురువారం పట్టణంలోని రాష్ట్రీ రహదారి బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని, మంచిర్యాల నాలుగు రోడ్ల కూడలీ సమీపంలో ఏర్పాటు చేసిన దివంగత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. నియోజకవర్గానికి మంత్రిగా ఉన్న డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఏ మేరకు నిధులు తీసుకొచ్చారో తెలుపాలన్నారు. ఈ ప్రజాప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందన్నారు. కేసీఆర్ పేరిట ఉన్న పథకాలను తొలగిస్తున్నారని కేసీఆర్ కిట్ కూడ మాయమైందని మండిపడ్డారు. ఈ ప్రాంతం అభి వృద్ధి కోసం సారంగపల్లిలో ఏర్పాటు చేసిన 500 కోట్లతో ఏర్పాటు చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ కూడ లేకుండా చేశారన్నారు. తాను మళ్లీ చెన్నూర్ నుంచి పోటీ చేస్తానని భారీ మెజార్టీతో గెలిచి మంత్రిగా మీ ముందుకు వస్తానన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్‌కు తాను తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపించి విద్యను బోధించిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు.

అన్ని గ్రామాల్లో యూరియా కోసం నానా పాట్లు పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైన లేనిపోని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్సీ దేశ్‌పతి శ్రీనివాస్ మాట్లాడుతూ మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడు జయశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేశ్, జె. రవీందర్, మేడిపల్లి సంపత్, ఓ. రాజశేఖర్, వెంకటేశ్, బండారి సూరిబాబు, మద్ది శంకర్, అంజాల ఈశ్వర్, బత్తుల శ్రీనివాస్, బట్టు రా జుకుమార్, తోట సురేం దర్‌లతో పాటు పాల్గొన్నారు.

అస్తిత్వం కోల్పోతున్న ఆదివాసీ గూడాలు

● కనీస సౌకర్యాలకు నోచుకోని గిరిజన గ్రామాలు
● అందని మెరుగైన విద్య, వైద్యం ● పట్టించుకోని ప్రభుత్వాలు

7

ముగిసిన పవిత్రోత్సవాలు



మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

దండేపల్లి ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గూడెం శ్రీసత్యనా రాయణస్వామి దేవస్థానంలో ఆలయ ప్రవితోత్సవాలు గురువారంతో ముగిసాయి. చివరిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మహాపూర్ణాహుతి, పంచ వింశతిశత క్షీరాభిషేకం, పంచసూక్త హోమాలు, గటాభిషేకం, ప్రత్యేకపూజ కార్యక్రమాలను ఆలయ వంశరాం పర్య ముఖ్య అర్చకులు గోవర్ధన రఘస్వామి, అర్చకులు సంపత్ స్వామి, సురేష్‌స్వామి, యాగ్నికులు అభిరామాచార్యులు, వేదపండితులు ఉన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో మండల విద్యాధికారుల పాత్ర కీలకం

మంచిర్యాలక్రైం,ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యక్రమాలు విద్యార్థులకు సకాలంలో అందేందుకు మండల విద్యాధికారుల పాత్ర కీలకమని జిల్లా పరిశీలకులు, తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి అన్నారు. మంచిర్యాల పట్టణం డీసీఈబీ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి అన్ని మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫాం, టెక్స్‌బుక్స్, నోట్ బుక్స్, వర్క్‌బుక్స్, పాఠశాలలకు మూ త్రశాలలు, అదనపు గదులు, తాగునీటి సౌకర్యం, ప్రహరీ సౌకర్యం, మధ్యాహ్న భోజనం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నాణ్యమైన విద్యాబోధన అందేలా చూడాలన్నారు. పథకాలు, కార్యక్రమాలు విజయవంతం చేయడంలో అత్యంత ముఖ్యమైన పాత్ర మండల విద్యాశాఖ అధికారులు తీసుకోవాలన్నారు. యుడైస్ ప్లస్ మధ్యాహ్న భోజనయాప్‌లో వివరాలు ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలన్నారు. అనంతరం విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారులు రోజు రెండు పాఠశాలలు తప్పనిసరిగా సందర్శించాలని మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన మండల విద్యాధికారులు, విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై బీజేపీ స్పష్టత ఇవ్వాలి

● బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో నాయకులు...



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

నస్పూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : బీసీ రిజర్వేషన్ల పట్ల బీజేపీ తన స్పష్టమైన వైఖరిని వెల్లడించాల్సిన అవసరం ఉందని నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం బీసీ హక్కుల సాధన సమితి మండల సమావేశం స్థానిక నర్సయ్య భవన్‌లో బీసీ మండల ఇన్‌చార్జి కొట్టె కిషన్ రావు అధ్యక్షతన జరిగింది. సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల పట్ల సుముఖంగా ఉన్నప్పటికి కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల పట్ల తన వైఖరిని తెలియజేయాలన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ఏవరి తరం కాదన్నారు. అనంతరం నస్పూర్ మండల బీసీ సాధన సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా బొడ్డు లక్ష్మన్, కార్యదర్శిగా జోగుల అంజనేయులు, కోశాధికారిగా కొత్తపల్లి మహేష్, 9 మంది కార్యవర్గ సభ్యులుగా, 17 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా లింగం రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల దాసు, నాయకులు ముస్కె సమ్మయ్య, పూజారి రామన్న పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ బాక్సులు

● జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు



బ్యాలెట్ బాక్సులతో జిల్లా పంచాయతీ అధికారులు

మంచిర్యాల కలెక్టరేట్/హాజీపూర్,ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): గుజరాత్ నుంచి బ్యాలెట్ బాక్సులతో జిల్లా పంచాయతీ అధికారుల టీం గురువారం మంచిర్యాల చేరుకుందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 970 బ్యాలెట్ బాక్సులను పోలీసు బందోబస్తు మద్య జిల్లాకు తీసుకొచ్చామని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు. ఈ బ్యాలెట్ బాక్సుల తరలింపులో మండల పంచాయతీ అధికారులు అజ్మత్ అలీ, శ్రీపతి బాపు, పంచాయతీ కార్యదర్శి సుమన్, డీపీఎం నరేందర్, పోలీసు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. బ్యాలెట్ బాక్సులను నస్పూర్‌లో గల సీఐఎస్ఎఫ్ క్వార్టర్లలో భద్ర పరిచామన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) శ్రీ గడికొప్పుల లావణ్య భర్త జి. నందయ్య, ఇ.నం.11-179, జబి ఏరియా, పురపాలక కార్యాలయం దగ్గర, మంచిర్యాల - 504208; నం.2) శ్రీ గడికొప్పుల నందయ్య తండ్రి జి. రాజయ్య, ఇ.నం.11-179, జబి ఏరియా, పురపాలక కార్యాలయం దగ్గర, మంచిర్యాల - 504208 వారి నుండి 04.08.2025 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 03.08.2025 నాటికి మొత్తము రూ.10,98,325/- (రూపాయలు పది లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
(శ్రీ గడికొప్పుల లావణ్య భర్త జి. నందయ్యకు చెందిన ఆస్తి)
మంచిర్యాల జిల్లా, మంచిర్యాల పురపాలక సంఘం పరిధిలోని గార్మిళ్ల శివారు వద్దగల 925.31 చ.అ. విస్తీర్ణ నిర్మిత ఏరియాతో 173.04 చ. గజాల విస్తీర్ణం గల ఇ.నం.11-179 కలిగిన ఇల్లు మరియు సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల రోడ్డు, తూర్పు: ఎన్. కుమారస్వామి యొక్క ఇల్లు మరియు ప్రహరీ గోడ, పశ్చిమం: విక్రయదారు ఇల్లు, దక్షిణం: నడిమెల మొండయ్య మరియు చంద్రర్ల పద్మ ఇల్లు.

రిజర్వు ధర: రూ. 46,00,000/-
(రూపాయలు నలభై ఆరు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
16-09-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, మంచిర్యాల శాఖ, ఇ.నం.5-186/2, ఇక్బాల్ అహ్మద్ నగర్, గ్రౌండ్ ఫ్లోర్, మంచిర్యాల, అదిలాబాద్-504208. టెలిఫోన్ నం.08736-252522, సెల్ నం.:9347593478

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, మంచిర్యాల శాఖ, ఇ.నం.5-186/2, ఇక్బాల్ అహ్మద్ నగర్, గ్రౌండ్ ఫ్లోర్, మంచిర్యాల, అదిలాబాద్-504208 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన ఉ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08736-252522, సెల్ నం.:9347593478లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేదీ : 06.08.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN-L65110TN1904PLC001287.
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

● మార్కెట్లో సందడి
● పెరిగిన పూలు, పండ్ల ధరలు..

నేడు వరలక్ష్మీ వ్రతం..



నస్పూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసంలో శుక్లపక్ష పౌర్ణమికి ముం దు వచ్చే శుక్రవారం (ఆగస్టు 8వ తేది) వరలక్ష్మీదేవి వ్రతాన్ని మహిళలు ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ హరికి ఇష్టమైన విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాలనుచేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని భక్తులు దేవతను పూజిస్తారు. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య కావడం వలన దేవిని పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని పండితులు చెబుతున్నారు. జిల్లాలో వరలక్ష్మీవ్రతాన్ని ఇండ్లలో, ఆయా ఆలయాల్లో సామూహిక వ్రతాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నారు.

● మార్కెట్‌లో సందడి...

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మార్కెట్‌లో వ్యాపార కేంద్రాల వద్ద పూజా సామగ్రి, పూలు, పండ్ల కొనుగోళ్లతో సందడి నెలకొంది. వ్యాపారకేంద్రాలు, పూలదుకాణాలు, పూజా స్టోర్స్ కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. పూలధరలు విపరీ తంగా పెరిగాయి. బంతిపూలు కిలో రూ. 120నుంచి 150వరకు, చామంతి కిలో రూ. 900నుంచి వెయ్యి వరకు, మల్లె, గులాబి కిలో రూ.550 నుంచి 700వరకు లభిస్తున్నాయి. డజను అరటిపండ్లు 70నుంచి 80వరకు, కొబ్బరి కాయ రూ.30, తమలాపాకులు డజను రూ. 20, ఆకుల ధరలు బాగా పెరిగాయని వినియోగదారులు అంటున్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం...

- వంశీ కృష్ణ శర్మ- పూజారి, నస్పూర్ కాలనీ



శ్రావణ మాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఇంటిని, పరిస రాలను శుభ్రంగా తయారు చేసి దేవి పూజలు చేస్తారు. వరలక్ష్మి వ్రతం చే సిన మహిళలు ముత్తైదువులను పిలిచి వాయనం ఇస్తారు. అమ్మను పూజించడం వలన సుఖ సౌఖ్యాలు, సౌభాగ్యా లను ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. వరలక్ష్మి దేవి మహిళల పాలిట కొంగు బంగారంగా పిలువబడుతుంది.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

WANTED DISTRIBUTOR
★ డీలర్స్ కావలెను: ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ వారి EV స్కూటర్ల కొరకు జిల్లా & మండల స్థాయిలో డీలర్లు కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు. ఫోన్: 7607812456
AJH- 35009

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
మంచిర్యాల :- సెల్: 99854 11038
కాగజ్‌నగర్ :- సెల్ : 99854 08147

తీజ్ ఉత్సవం..



గోధుమ బుట్టలతో తరలివెళ్తున్న యువతులు (ఫైల్)

- నేటి నుంచి తండాల్లో వేడుకలు ప్రారంభం
- తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు



లింగాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీక తీజ్. సాంకేతిక యుగంలోనూ గిరిజనులు తమ కట్టుబాట్లు, జీవన విధానాన్ని తప్పకుండా పాటిస్తున్నారు. లింగాపూర్ మండలంలోని బంజార తండాలలైన లింగాపూర్, పికాతండా, కొత్తపల్లి, వంకామద్ది, మెతిపట్టార్, రామునాయక్ తండా, గోపాల్‌పూర్, పూల్‌సింగ్‌తండా, దంపూర్, కిమా నాయక్‌తండా, తదితర తండాలలో శ్రావణం నెల చివరివరకు నిర్వహించే తీజ్ సంబరాలు మండలంలో నేటితో మొదలు కానున్నాయి.

● బతుకమ్మ తరహాలోనే..

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగలాగే తీజ్ పండుగను జరుపుకుంటారు. తీజ్ అంటే పచ్చని పంట లేదా నారుగా అర్థం వస్తుంది. తీజ్ బంజారాల మాతృదేవత మేరామాకు ప్రతిరూపంగా విశ్వసిస్తారు. బంజారాల సంస్కృతిలో ఏడుగురు మాతృదేవతలు ఉంటారు. వారిలో మేరా పెద్దది. ఆమె పైరు పంటలను రక్షిస్తుందని వర్షాలు కురిసి వేసిన పంటలు పుష్కలంగా పండి ధాన్యం ఇంటికి వస్తుందని భావిస్తారు. పచ్చని నారును మేరమా రూపంగా మలచి పండుగగా జరుపుకుం టారు. తొలకరి చినుకులు కురిసిన తరువాత తండా ప్రజలు అదును చూసి విత్తనాలు వేస్తారు.

● నాలుగు దశల్లో పండుగలు..

తొమ్మిది రోజులు నాలుగు దశలుగా పండుగను నిర్వహిస్తారు. మొదటిది బుట్టలలో గోధుమలను చల్లుతారు. దీన్ని తీజ్ బోరా యేరో అంటారు. రెండో కడావో దేవతకు నైవేద్యం సమర్పించడం. మూడవది గణ్‌గోర్ అంటే మేరామా సేవాలాల్‌ల పెళ్లి. నాలుగవది గోధుమ నారను చెరువులో వదులుతారు. వేరా యేరోగా పిలుస్తారు. బంజారా యువతులు గోధుమలు కొని సారవంతమైన మట్టిని తీసుకొచ్చి బావి దగ్గర నుంచి శుభ్రమైన నీటిని తెచ్చి పాటలు పాడుకుంటూ గోధుమలను నానబెడుతారు. పెద్దలు తీజ్ బుట్టలను తయారు చేసి ఇస్తారు. గోధుమలు నానబెట్టి వాటిని బుట్టల్లో వేసి అమ్మాయిలు నృత్యాలతో పాటలు పాడుతూ వెళుతారు. అమ్మాయిలు గోధుమలు నానబెట్టి బుట్టలు వేసే పనిలో ఉంటే వారి అన్నదమ్ములు మంచె వేస్తారు.

● ఉప్పు కారం లేని ఆహారం

తీజ్ బుట్టల తయారీ నుంచి గోధుమ నారును చెరువులో వదిలి వేసే వరకు అమ్మాయిలు ఉప్పు, కారంలేని ఆహారాన్ని భుజిస్తూ దీక్షగా ఉంటారు. బంజారాలు రోజంతా వ్యవసాయపనులు ముగించుకొని సాయంత్రం తీజ్ దగ్గరకు చేరి పాటలు పాడడం నృత్యాలు చేస్తారు. ఏడోరోజున సేవాలాల్‌కు శాఖహార నైవేద్యాన్ని సమర్పిస్తే మేరామా దేవత మాంసహార నైవేద్యాన్ని స్వీకరిస్తుంది. ప్రతి కుటుంబం కొంచం బియ్యం పిండిని దీక్షలో ఉన్న అమ్మాయిలకు పంపిస్తారు. పిండి బెల్లం కలిపి అమ్మాయిలు తీజ్‌దగ్గరే నైవేద్యాన్ని తయారు చేస్తారు. దీన్ని బుజ్మా లాప్సీ అంటారు. ఈ పదార్థాన్ని నెయ్యితో కలిపి మంటలో వేస్తారు. బియ్యం పిండితో రోట్టెచేసి బెల్లంతో కలిపి ముద్ద చేస్తారు. దీన్ని చుర్మో అంటారు. మేరామా సేవాలాల్ పెళ్లి కూడా 9వరోజు ఘనంగా జరుపుతారు. గణ్ అంటే భార్యగోర్ అంటే భర్త గణ్‌గోర్ ఉత్సవంగా జరుపుతారు. సాంప్రదాయంగా అలం కరించి పెళ్లి జరిపిస్తారు. దేవతలకు నైవేద్యం సమర్పించగానే మంచె మీద ఉన్న బుట్టలను అన్నదమ్ములు తీసుకొని పరుగు తీస్తారు. వారి వెంట అక్కచెల్లెల్లు అన్నద మ్ములు కూడా పరుగు తీస్తారు. బుట్టలోని నారు ఏమీ చెయ్యవద్దని తమకు ఇవ్వమంటూ వేడుకునే కార్యక్రమం నిర్వహిస్తారు. దేవతకు ప్రతిరూపాలైన చిన్న బుట్టలను చిందర వందర చేస్తే శోకభరిత గీతాలను ఆలపిస్తారు. ఇలా పలు విధాలుగా ఉత్సవాన్ని కొనసాగిస్తారు. తొమ్మిదో రోజున గోధుమనారును చెరువులో వదులుతారు. చిన్నపీట మీద అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల కాళ్లు కగిడి తమ ప్రేమానురాగాలను ప్రకటిస్తారు. అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్లకు అనుబంధంగా పాటలు పాడు కుంటారు. తీజ్ ఉత్సవంలో పాల్గొనే అమ్మాయిలకు మంచి భర్తలు వస్తారని మంచి కాపురం ఉంటుందని భావిస్తారు.

గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

మృతికి కారణమైన వ్యక్తి ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళన



ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

నెన్నెల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గంగారం గ్రామానికి చెందిన ఓ యువకుడు (21) గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పూర్తి వివరాల ప్రకారం. గ్రామంలోని ఓ వ్యక్తితో తన తల్లి సన్నిహితంగా మెదులుతూ తలవంపులు తెస్తోందని, బాధ భరించలేక చనిపోతున్నట్టు సెల్ఫీ వీడియో తీసుకొని గడ్డిమందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంట సభ్యులు, మిత్రులు వెంటనే అతడిని మంచిర్యాలకు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకొని కోపోద్రిక్తులైన యువకుడి బంధువులు అతడి మృతికి కారణమైన ఆవడంలోని నిందితుడి ఇంటికి చేరుకొని గురువారం ఆందోళనకు దిగారు. అప్పటికే ఇంటికి తాళం వేసి నిందితుడు పారిపోయాడు. షెట్టర్ తాళం బద్దలు కొట్టి లోనికి వెళ్లి సామగ్రిని ధ్వంసం చేశారు. కిచెన్ షెడ్‌కు అగ్గి పెట్టారు. అప్రమత్తమైన పోలీసులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చి మంటలను ఆర్పివేశారు. సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మృతదేహంతో బైఠాయించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో నెన్నెల ఎస్సై ప్రసాద్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఎస్‌బీ ఏసీపీ మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు, స్పెషల్ ఫోర్సు తో అక్కడికి చేరుకొని మృతుడి బంధువులతో మాట్లాడారు. నిందితుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని, గతంలో పలుమార్లు పంచాయితీ పెట్టి బుద్ధి చెప్పినా మార్పురాలేదని గ్రామస్థులు పేర్కొన్నారు. తమకు న్యాయం జరిగే వరకు లేచేది లేదని భీష్మించుకకూర్చున్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని, నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ రవికుమార్ హామీ ఇచ్చారు. అనంతరం బందోబస్తు మధ్య మృతదేహాన్ని గంగారం తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

అసభ్యకర వీడియోలు షేర్ చేసిన యువకుడి అరెస్టు

వేమనపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన కఠారి పృథ్విక్ అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్యకర వీడియోలను షేర్ చేసినందుకు గురువారం నీల్వాయి పోలీసులు యువకుడిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్ మాట్లాడుతూ అసభ్యకర పోస్టులు సోషల్ మీడియాలో షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

నాటు సారా స్వాధీనం

పెంచికలపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విక్రయించడానికి సిద్ధంగా ఉన్న పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. మండలంలోని బొంబాయిగూడ, చెడ్వాయి, ఎల్కపల్లి గ్రామాల్లో గురువారం నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వంచా మని చెప్పారు. ఈ దాడుల్లో పది లీటర్ల నాటు సారా స్వాధీన పర్చుకొని డోకే వినోద్, గిగ్గుల కమల, అల్లాణి కృష్ణవేణిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

సిర్పూర్(టి), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన పందిర్ల శంకర్(45) మద్యంకు బానిసై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై కమలాకరల్ తెలిపిన వివరాల ప్రకారం... శంకర్ నాలుగు నెలలుగా ఎలాంటి పనులు చేయకుండా మద్యంకు బానిసై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. శంకర్ తండ్రి నానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పట్టా పాస్ బుక్ అందజేత

జైపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన ఈసారపు కుమార్, ఈసారపు రాజమౌళిలకు గురువారం తహసీల్దార్ వనజారెడ్డి పట్టా పాస్‌బుక్‌లను అందేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందారంకు చెందిన ఈసారపు రాజు అనే మహిళ మృతిచెందగా త పేరున ఉన్న 26 గుంటల భూమిని ఆమె కుమారులు వారి పేర్ల మీద మార్చాలని భూ భారతి సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గురువారం కుమార్, రాజమౌళిల పేరు మీద భూమి పట్టా చేసి పట్టా పాస్‌బుక్‌లు అందించినట్లు తెలిపారు. రైతులందరు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను సద్వినియోగ పర్చుకున్నారని తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన మంత్రి, ఎంపీ

చెన్నూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియాను గురువారం ఢిల్లీలో కార్మిక శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. శాలువాలతో సన్మానించారు. మంత్రి, ఎమ్మెల్యే ఆయనకు రామగుండంలోని ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే హైద్రాబాదాలోని ఉప్పల్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిని ఆధునీకరించా లన్నారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలు

బెజ్జూరు/చింతలమానేపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని లంబాడీగూడ గ్రామానికి చెందిన లింగయ్య ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో గాయాలు అయ్యాయి. లింగయ్య గురువారం చింతలమానేపల్లి మండలంలోని బాలాజా అనుకోడగ్రామం నుంచి స్వగ్రామానికి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు గమనించి 108లో బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్ పట్టణానికి తరలించారు.

చింతలమానేపల్లిలో మోస్తరు వర్షం

చింతలమానేపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం వేళ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. చేను పనుల కోసం వెళ్లిన రైతులు తిరిగి ఇంటిబాట పట్టారు. వర్షం వరి, పత్తి పంటలకు అనుకూలమని రైతులు చెబుతున్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

చింతలమానేపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండంలంలోని కర్జెల్లి నుంచి గూడెం, కోయపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులను గురువారం ప్రారంభిచారు. ఇటీవల కురిసిన వర్షాలు, భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాలతో జిల్లా బీజేపీ అధ్యక్షుడు ధోని శ్రీశైలం, బీజేపీ సీనియర్ నాయకులు పాల్వాయి సుధాకర్ రావు ఆధ్వర్యంలో గూడెం సమీపంలో మరమ్మతు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్‌కవేటర్ సహాయంతో చెడిపోయిన రోడ్డును చదును చేస్తున్నారు. అలాగే గుంతలు పూడ్చుతున్నారు. ప్రజల కష్టాల్లో ఉంటే తాము ఎప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ పాల్వాయి సుధాకర్ రావు, జిల్లా నాయకులు ఎల్ములె మల్లయ్య, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు డోకె రామన్న, డగె అంకులు, డోకె చంద్రయ్య, భద్రేష్, శంకర్, వెంకటి, జితేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల గాలివాన బీభత్సం



భీమని మండలం చిన్నతిమ్మాపూర్‌లో లేచిన ఇంటి పై కప్పు రేకులు

భీమిని, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నతిమ్మాపూర్ గ్రామంలో గురువారం గాలివాన బీభత్సం సృష్టించింది. గ్రామానికి చెందిన కోట శంకర్ ఇంటి రేకులు లేచిపోయాయి. భారీగా వీచిన గాలివానకు చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. దీంతో విద్యుత్ స్థంభం కింద పడటంతో దానికి ఉన్న ట్రా న్స్‌ఫార్మర్ కిందపడిపోయింది. విద్యుత్ పోల్ కోట శంకర్ ఇంటిపై పడడంతో ఆ సమయంలో ఇంట్లో శంకర్ దంపతులు పత్తిచేను పొలం పనులకు వెళ్లడంతో ప్రమాదం తప్పింది. నిత్యావసర సరకులు తడిసి ముద్దయాయి. తమకు నష్టప రిహారం అందించాలని కోట శంకర్ అధికారులను కోరారు. గ్రామంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని గ్రామ మాజీ సర్పంచు ఇందూరు భూమన్న విద్యుత్ అధికారులను కోరారు. గ్రామా నికి కార్యదర్శి తిరుపతి పరిశీలించి వివరాలను సేకరించారు.

నెన్నెల, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనంపేటలో గురువారం సాయంత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. బలంగా వీచిన గాలులు అపార నష్టం మిగిల్చాయి. గాలిధాటికి ఇళ్ల పైకప్పులు లేచిపోగా, మామిడి చెట్లు విరిగిపడ్డాయి. ఎన్నడు లేని విధంగా గాలులు వీయడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఏనుగుల శంకర్, అల్ల గట్టయ్య, కడారి పోషయ్య, సూర అంజయ్యల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.



సింగరేణి మైదానంలో ఏర్పాట్లు




మాట్లాడుతున్న జీఎం దేవేందర్

మందమర్రిటౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సింగరేణి మైదానంలో స్వాతంత్ర్య వేడుకలను పెద్ద ఎత్తున ఏర్పాట్లను ఏర్పాటు చేస్తున్నామని ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. అధికారులతో గురువారం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయా డిపార్టుమెంట్ల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏరియాలోని ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్ తదితర వాటిపై సీఎండీ బలరాం సందేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్, పీఎం శ్యాంసుందర్, డీజీఎం సివిల్‌రాము, దూప్‌సింగ్, కిరణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : తమ వేతనాలు పెంచాలని సింగరేణి రక్షణ విభాగంలో పనిచేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు డిమాండ్ చేశారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగాయని, సింగరేణిలో మాత్రం అమలు చేయడం లేదన్నారు. 2024లో సమ్మె చేయగా, వేతనాలు పెంచుతామని సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ వద్ద ఒప్పందం చేసిందన్నారు. కానీ అమలు చేయలేదని ఆరోపించారు. సమావేశంలో సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది సిరిపురం రాజేశం, రాందేని శ్రీనివాస్, కలవేన స్వామి, జె. భరత్ కుమార్, ఎం. సంతోష్, రామినేని ప్రసాద్, పేరం రాజేశ్, పనాస సురేష్, గురునాథం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళనలు



కేకే5గనిపై వినతిపత్రం ఇస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

మందమర్రిటౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన పలు ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని గురువారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని అన్ని గనుల డిపార్ట్‌మెంట్ల వద్ద ఆందోళనలు నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. ఏరియాలోని కేకే5, ఏరియా స్టోర్స్ , వర్కుషాప్, ఎస్అండ్‌పీసీ, సివిల్ డిపార్ట్‌మెంట్, కేకే ఓసీ, కాసిపేట 1, 2, శాంతిఖనిగనులపై యూనియన్ బాధ్యులు పాల్గొని వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా శాంతిఖనిగనిపై కార్మికులను ఉద్దేశించి ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేకే5గనిపై చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ మాట్లాడారు. సింగరేణిలో గెలిచినటువంటి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కాలం వెల్లదీయడమే తప్ప ఉద్యోగులకు ఒరగబెట్టిందేమిలేదని మండిపడ్డారు. సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కోసం ప్రణాళికలను రూపొందించిందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఐఎన్‌టీయూసీ సక్రటరీ .జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ మాట్లాడనున్నారని తెలిపారు. ప్రధానంగా కార్మికుల సొంతింటి పథకం నెరవేర్చాలని జులై31న జరిగిన మెడికల్ బోర్డులో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. అండర్‌గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన మైనింగ్ సిబ్బందికి సర్ఫేజ్‌లో సుటేబుల్ జాబ్ ఇవ్వాలని, సెర్ఫ్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్య చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయా ఏరి యాల్లో శిథిలావస్థలో క్వార్టర్లను మరమ్మత్తులు చేయా లని, నూతన బదిలీ విధానాన్ని రద్దు చేసుకోవాలని మెరుగైన స్కాడర్‌స్కీం ప్రవేశపెట్టి ప్రమోషన్ పాలసీ తీసుకరావాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న టువంటి 3700 కేసులను పరిష్కరించాలని చెప్పారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేక మరుగుదొడ్లు, రెస్ట్ రూంలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవి భూమయ్య, ప్రసాద్, రామకృష్ణ, జెల్లి సదయ్య, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ నిరసన

బెల్లంపల్లి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): సింగరేణి గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఏడాది కాలం పూర్తి చేసుకున్న కార్మికుల హక్కుల సాధనలో పూర్తిగా విఫలమైందని గురువారం ఐఎన్‌టీ యూసీ నాయకులు శాంతిఖనిగనిపై నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఏడాదికాలం గుర్తింపు సంఘం వైఫల్యాన్ని నిరసనగా సింగరేణి వ్యాప్తంగా ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపడుతున్నా మన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సం ఘంగా ఉండి ఏ ఒక్క కార్మిక సమస్యలు పరిష్కరించలేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, ఓదెలు, శంకర్‌రావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై త్వరలో సర్క్యులర్లు



వినతిపత్రం అందిస్తున్న సీతారామయ్య

శ్రీరాంపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారంపై సింగరేణి యాజమాన్యం త్వరలో సర్క్యులర్లు విడుదల చేయనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి. సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. గురువారం వారు సింగరేణి సీఎండీ ఎన్. బలరాంను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ, గతంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం పలు డిమాండ్లను ఒప్పుకుందన్నారు. వాటిపై పక్షం రోజుల్లో సర్క్యులర్లు ఇచ్చేందుకు సీఎండీ ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం లో ఆయన హామీ ఇచ్చారన్నారు. ప్రధా నంగా మైనింగ్ స్టాఫ్, ట్రేడ్‌మెన్స్, మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి సూటబుల్ జాబ్ ఇవ్వడానికి, ఈపీ ఆపరేటర్లకు డీ నుంచి సీ, సీ నుంచి బీ పదోన్నతులను వేకెన్సీతో సంబంధం లేకుండా ఇచ్చేందుకు అంగీకారం తెలిపారన్నారు. అలాగే మారుపేర్ల సమస్యపై ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని చెప్పారని తెలిపారు.

కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కోరారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం ఆర్‌కే 5 గనిలో బాయిబాట నిర్వహించారు. కార్మికుల సమస్యలు తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ 2023 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కంపెనీ అవసరం నిమిత్తం సర్ఫేస్‌లో పనిచేసిన 153 మంది ఉద్యోగులకు ఏకమొత్తంగా అండర్‌గ్రౌండ్ అలవెన్స్ కట్ చేయడం దారుణమన్నారు. వారికి ఆయా డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికుల సమస్యలను గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శివ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, పిట్ కార్యదర్శి దుర్గం రవికుమార్, సహాయ కార్యదర్శి పాపిరెడ్డి పాల్గొన్నారు.

హక్కులు కాపాడుకోవాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కార్మికులు తమ హక్కులు కాపాడుకోవాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు చేపట్టి, అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఆయా కార్యక్రమాలలో నాయకులు సీహెచ్. భీంరావు, గరిగె స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, శీలం చిన్నయ్య, భీమ్ రవి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, జీవన్ జోయల్, పిన్నింటి మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జన్నారం, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డకు తల్లిముర్రుపాలు తాగించడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ పీడీ రవూఫ్‌ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని చింతగూడ గ్రామంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని పొన్కల్, కిష్టాపూర్, అంగన్‌వాడీ సెంటర్‌లో వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

దండేపల్లి: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని వాటిని పుట్టినవెంటనే బిడ్డకు పట్టించాలని దండేపల్లి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ల రమాదేవి అన్నారు. నెల్కివెంకటాపూర్ అంగన్‌వాడీ కేంద్రలలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పి మనీషా, పాఠశాల హెచ్‌ఎం అజ్మీర శివప్రసాద్, అంగన్‌వాడి టిచర్లు ఉన్నారు.

అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు

కన్నెపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన వారందరికి ఇంది రమ్మ ఇళ్లు అందుతాయని సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పేర్కొన్నారు. గురువారం కన్నెపల్లి మండలంలోని మాడవెల్లి, సాలిగాం గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. పలువురి ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, మండల అధ్యక్షులు రామాంజనేయ, లక్ష్మీనారాయణ, నాయకులు రాకేష్, రోహిత్, ఎంపీడవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, కార్యదర్శులు సత్యనారాయణ, రాకేష్, పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు సామాజిక సేవలో ముందుండాలి

రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



ఆనందం నిలయంలో పండ్లు, అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ఒక్కరు సామాజిక సేవలో ముందుండాలని రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తుల మధుసూదన్‌రావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఆనంద నిలయంలోని చిన్నారులు, వృద్ధులకు ఫ్యామిలీ ఫ్రెండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వేల్పుల సాగర్, మౌనిక, శ్రీతని, సితార, విజయ్, ప్రదీప్, ధర్మేందర్, ప్రవీణ్, వాణి, భార్గవి, రాణి, అనూష, నాగమణి, బిక్షపతి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

కోటపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కోటపల్లి, వేమనపల్లి మండలాకు చెందిన ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్సుల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కల్పించారు. చెన్నూరు రూరల్‌సీఐ బన్సీలాల్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ధృవీక రణ పత్రాలు, లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రహదారి భద్రత నియమాలను పాటించాలని కోరారు. కోటపల్లి, నీల్వాయి ఎస్‌ఐలు రాజేందర్, సురేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఐదుగురి బైండోవర్

జన్నారం,ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): కవ్వాల్‌టైగర్‌జోన్‌లోని జన్నారం రేంజ్‌లో గల పైడిపల్లిబీట్‌లో అక్రమంగా చెట్లు నరికిన ఐదుగురు బొమ్మెన గ్రామానికి చెందిన మైనేని తిరుపతి, చింతగూడ గ్రామానికి చెందిన డేగ మహేశ, ఎస్. కమలాకర్, ఎండీ తహీర్‌పాషా, బొమ్మెన గ్రామానికి చెందిన మైనేని సురేశ్‌లపై కేసు నమోదు చేసి మండల తహసీల్దార్ రాజమనోహర్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎఫ్‌ఆర్‌వో సుష్మరావు తెలిపారు. కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు. వారి వెంట ఆర్‌ఐ భానుచందర్, ఎఫ్‌ఎస్‌వో శివకుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

యోగాతో ఆరోగ్యం

లక్సెట్టిపేట, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): యోగాతో మానసిక వికాసంతో పాటు ఆరోగ్యం చేకూరుతుందని ట్రైనర్ పి. నర్సయ్య, పవన్‌కుమార్‌లు అన్నారు. లక్సెట్టిపేటలో శ్రీరామచంద్రమిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్ర మాన్ని రావుల శంకరయ్య నివాసం వద్ద నిర్వహించారు. ఆసక్తిగలవారు హాజరై ప్రతి ఆదివారం యోగా సాధన చేయాలన్నారు. రాచకొండ శ్రీనివాస్, భగవాన్‌దాసు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

దండేపల్లి ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తులో సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా జెండర్ ఈక్వాలిటి కో ఆర్డినేటర్ విజయలక్ష్మి అన్నారు. దండేపల్లి మండలం గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలోని గురువారం విద్యార్థులకు మంచి చెడు స్పర్శలపై టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బుచ్చన్న, ఉపాధ్యాయురాలు శ్యామల, అంగన్‌వాడి టిచర్ల లక్ష్మి, ఏఎన్‌ఎం మనోరమ పిల్లలు, తలిదండ్రులు పాల్గొన్నారు.

అస్తిత్వం కోల్పోతున్న ఆదివాసీ గూడాలు



గుట్టపై నుంచి నిత్యవసర సరుకులు తెచ్చుకుంటున్న గిరిజన మహిళలు(ఫైల్)

- కనీస సౌకర్యాలకు నోచుకోని గిరిజన గ్రామాలు
- అందని మెరుగైన విద్య, వైద్యం
- పట్టించుకోని ప్రభుత్వాలు
- ఏళ్లు గడుస్తున్నా మారని బతుకులు
- రేపు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కాసిపేట, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల జీవన విధానం అడవితో అంతర్భాగంగానే కొనసాగుతుంది. దేవతా పూజలు కూడ అడవి తల్లి(ఆకడి)పూజల అనంతరమే వారికి ప్రతీ పండుగ ప్రారంభమవుతుంది. కాని నేడు దేశ అభివృద్ధి నినాదం మాటున ఇప్పటికే అమలవుతున్న ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ మూలంగా ఆర్థిక సంస్కరణలతో ఆదివాసీలను అడవికి దూరం చేస్తున్నారు. దీంతో నేడు ఆదివాసీ గూడాలు అస్తిత్వం కోల్పోయి గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు సజీవ సాక్ష్యాలుగా మిగిలిపోతున్నాయి. సింగరేణి ఓపెన్ కాస్టు గనులు, టైగర్‌జోన్, సామాజిక అడవులు, భూసేకరణ చట్టం మొదలగు కార్యక్రమాలతో ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేసేందుకు దోహదపడుతున్నాయి. దీంతో వారు ప్రశాంతంగా జీవించే హక్కును కోల్పోతున్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీ ప్రాంతమంతా విధ్వంసానికి గురవుతుంది. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో నేటికి రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సకాలంలో సరైన వైద్యం అందక ఏటా 50 మందికిపైగా మృత్యువాతకు గురవుతున్నారు. మారుమూల గిరిజన గూడాల్లో నాణ్యమైన విద్య గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. వేసవిలో తాగునీటి కోసం మహిళలు మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచివెళ్తూ తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వాలు మారిన ఆదివాసీల బతుకుల్లో జీవన ముఖచిత్రం మారడం లేదని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

రేపు ప్రపంచ ఆదివాసీ దినోత్సవంపై ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం...

అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గూడాలు..

స్వాతంత్య్రం వచ్చి 75ఏళ్లు దాటినా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ గిరిజన గూడాలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 37 ఏజెన్సీ మండలాల్లో 435 గ్రామ పంచాయతీలు ఉండగా 1384 హాబిటేషన్లను ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించింది. 2011 జనాభా గణాంకాల ప్రకారం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో కొన్ని ఆదివాసీ తెగలు నివసిస్తున్నాయి. గోండులు 2,63,515 మంది జనాభ ఉండగా కొలామ్స్ 45,671 మంది, తోటి 4511 మంది, పర్దాన్ 24,823 మంది, నాయకపోడ్స్ 10వేలు మంది, ఆండ్ 13197 మంది, లంబాడాలు 6.5లక్షల జనాభాతో ఉన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో వేసవిలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిందే. సకాలంలో వైద్యం అందక ప్రతిఏటా ఏజెన్సీ ప్రాంతంలో 50 మందికిపైగా జ్వరాల భారినపడి మృత్యువాతకు గురవుతున్నారు. రేషనలైజేషన్ పేరుతో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాథమిక బడులను ఎత్తివేస్తున్నారు. దీంతో స్థానిక పిల్లలు బడికి దూరమై పశువుల కాపరులుగా, వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. ఆదివాసీ గిరిజనులకు ఉన్నత విద్య సైతం అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది.

అమలుకు నోచుకోని ఆదివాసీ చట్టాలు...

ఆదివాసీల అభివృద్ధికి భారత రాజ్యాంగం 342 అధికరణల ప్రకారం ప్రత్యేక చట్టాలను రూపొందించింది. కానీ అవి ఎక్కడా కూడ అమలుకు నోచుకోవడం లేదు. ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనుల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఆదివాసీలు పుట్టి పెరిగిన నేలమీదనే ఆదివాసీలు పరాయివాళ్లుగా జీవిస్తున్నారు. జల్‌జంగల్ జమీన్‌లపై వారి హక్కులను కోల్పోతున్నారు. రాజ్యాంగం కల్పించిన 5, 6షెడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చి స్వయంపాలన అధికారంకోసం ఆదివాసీ సంఘాలు ఉద్యమాలు చేపడుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. అటవీ అధికారుల దాడులను వెంటనే నిలిపివేయాలి. ఆదివాసీలకు స్వయం పాలన కల్పిస్తూ 1/70, పీసా చట్టాలతో పాటుఅటవీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలుచేసే విధంగా చర్యలు చేపట్టాలి. 60శాతం ఆదివాసీలు నివసిస్తున్న నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించాలనే రాజ్యాంగం హక్కులను కల్పించింది. వీటిపట్ల ఆదివాసీ సంఘాలు అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నప్పటికీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆదివాసీ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేపథ్యం..

ప్రపంచ దేశాలన్ని ఆదివాసీల అభివృద్ధికి సంరక్షణకు కృషి చేయాలని 26మంది స్వతంత్ర మానవ హక్కుల ప్రతినిధులతో 1982 ఆగస్టు9న జనీవాలో ఐక్యరాజ్య సమితి వర్కింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. ఇందులో ఆదివాసీల హక్కులు, సంస్కృతి సాంప్ర దాయాలకు రక్షణ కల్పించాలని ఐక్యరాజ్య సమితి తీర్మానించి ఆమోదించింది. ఆగస్టు 9న ప్రపంచ ఆదివా సీ దినోత్సవంగా గుర్తించింది. 1994 నుంచి 2004 వరకు ఆదివాసీ దశాబ్దంగా ప్రకటించింది. అప్పటి నుంచి ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయి.

బాధ్యతలు చేపట్టిన సబ్‌కలెక్టర్



బాధ్యతలు చేపడుతున్న సబ్‌కలెక్టర్

బెల్లంపల్లి/మంచిర్యాల కలెక్టరేట్ ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి సబ్‌కలెక్టర్‌గా మనోజ్ కుమార్ గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్‌కు ఆర్డీవో కార్యాలయంలోని అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పోస్టర్ల విడుదల

చెన్నూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) :ఈ నెల 10న ఎల్లక్కపేట బీఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న రెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పోస్టర్లను గురువారం చెన్నూరు పట్టణంలో రెడ్డి సంఘం నాయకురాల్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాల్లు గొడిసెల రమ, వసుమతి, శోభ, శ్రీదేవి, రాణి, దేవకి పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

కాసిపేట,ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సంద్ర భూమన్న అన్నారు. గురువారం కొండాపూర్ యాప మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భోజన్న, గిరిజన సంఘాల నాయకులు మడావి వెంకటేశ్, కొడెపె అనంత్‌రావు, శంకర్ పాల్గొన్నారు.

చెన్నూరు :ఈ నెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పోస్టర్లను గురువారం చెన్నూరు పట్టణంలో ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు శేఖర్, నాయకులు రమేష్, జైలు పాల్గొన్నారు.

కోటపల్లి : ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పోస్టర్లను గురువారం కోటపల్లిలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ విడుదల చేశారు. ఉపాధ్యక్షుడు బండి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తాండూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ నిశాంత్ పేర్కొన్నారు. గురువారం కిష్టంపేట గ్రామంలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐడీఎం తిరుపతి, సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్ అశోక్, రవి, సత్యనారాయణ, సీఎస్‌పీ శ్రీనివాస్, మల్లేష్, శ్రీనివాస్,లలిత, ప్రజలు పాల్గొన్నారు.

108అంబులెన్స్ తనిఖీ

బెల్లంపల్లి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): వందపడకల ఆసు పత్రి నుంచి నడిచే 108 వాహనాన్ని గురువారం వాహన తనిఖీ బృందం తని ఖీలు చేపట్టారు. 108 వాహన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి డాక్టర్ బాగేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్‌లు వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనంలో మెడికల్ స్టాక్, ట్రీట్‌మెంట్ వివరాలను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరైన 108కు కాల్స్ చేస్తే 30 సెకన్లలో బయలు దేరుతున్నారా లేదా అని 108 ఈఎంటీ, పైలెట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచ నలు చేశారు.

సింగరేణిలో లాభాల వాటాపై స్పష్టతేది..?

(5వ పేజీ తరువాయి)

పదేళ్లుగా సంస్థ ఆర్జించిన లాభాలను ఆరేడు నెలల అనంతరం ప్రకటిస్తూ వస్తోంది. ఈ ఏడు కూడా ఇప్పటి వరకు లాభాలపై స్పష్టతనివ్వకపోవడంతో పాత ఆనవాయి తీనే కొనసాగిస్తుందన్న ప్రచారం జరుగుతోంది.

35 శాతం వాటాకు కార్మికుల పట్టు..

సింగరేణి సాధించిన నికర లాభాలను ప్రక టిం చే సమయం ఆసన్నం కావడంతో తమ వాటా 35 శాతంగా ఖరారు చేయాలని కార్మికులు కోరుతున్నారు. గత ఏడాది కూడా 35 శాతం వాటా చెల్లిస్తుందని ఆశించిన కార్మికులకు ప్రభుత్వం 33 శాతంతో సరిపెట్టింది. అయితే ఈ ఏడాది ఎట్టి పరిస్థితుల్లో 35 శాతం చెల్లించి తీరాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ విషయమై గుర్తింపు సంఘంతోపాటు ఇతర జాతీయ కార్మిక సంఘాలు కూడా సంస్థపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. సంస్థ లాభా లపై 35 శాతం కార్మిక వాటా చెల్లిస్తే ఒక్కో కార్మికునికి దాదాపు లక్ష రూపాయల వరకు నగదు చేతికి అందే అవకాశాలు ఉన్నాయి. ప్రతియేడు దసరా పండుగ సమయంలో యాజమా న్యం లాభాల వాటా కార్మికులకు చెల్లిస్తుండగా, ఈ ఏడాది కూడా అదే సమయంలో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

తాండూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలో అర్హులైన నిరు పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు రామగౌని మహీధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తాండూర్‌లో ఆయన మాట్లాడుతూ ఇళ్ల విషయంలో అర్హులైన పేద లకు అన్యాయం జరుగుతుందన్నారు. నిరుపేదలను గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు.

అలాగే ఆర్టీసీల్లో మ హిళలకు ఉచిత ప్రయాణం పథకం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమయ్యాయని, వారికి ఉపాధి లేకుండా పోయిం దన్నారు. వెంటనే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటాలు చేస్తుందన్నారు.

గురుకుల బాలికల కళాశాలలో.. గోడ దూకిన గుర్తు తెలియని దుండగులు

బెల్లంపల్లి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని నలుగురు దుండగులు గోడదూకారు. గోడ దూకిన క్రమంలో కళాశాల వాచ్‌మెన్‌తో పాటు సిబ్బందికి తెలియడంతో దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఒక వ్యక్తిని పట్టుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండ గులు కళశాల గోడ దూకి లోపలికి రావడంతో కళాశాలలోని బాలికలు ఆందోళన చెందారు. పట్టుకున్న వ్యక్తిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు.

విద్యార్థినులకు రక్షణ కల్పించాలి...

బాలికల గురుకుల కళాశాలలో తరుచు అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దూకుతున్నారని ఈ ఘటనపై రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో సరైంది కాదని విద్యార్థి సంఘాల నాయకులు గురువారం కళాశాల ముందు నిరసన తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ చదువు కోసం ఎంతో దూరం ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు రక్షణ చర్యలు చేపట్టకపోవడం సరైందికాదన్నారు. బాలికల కళాశాలలో గుర్తు తెలియని దుండగులు గోడదూకి వస్తున్న సంఘటనలు పలుమార్లు చోటు చేసుకుంటున్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైన ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని కళాశాల గూడ దూకి లోపలికి రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అల్లీసాగర్, సబ్బని అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ దేవేందర్‌రావు

చెన్నూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చెన్నూరు సీఐ దేవేందర్‌రావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రైవేటు స్కూల్ యాజమానులు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి, వేగంగా వాహనాలు నడపవద్దన్నారు. ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలన్నారు. వాహనాలకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని, వాహనాల ధృవీకరణ పత్రాలు ఉండాలన్నారు. ప్రైవేటు స్కూల్ యాజమానులు బస్సుల పట్ల శ్రద్ధ వహించాలని, ఫిట్‌నెస్ తప్పనిసరిగా చేయించాలని, లైసెన్స్ ఉన్న, అనుభవం ఉన్నడ్రైవర్లనే నియమించుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరు సహకరించాలని కోరారు.

స్కూల్ పిల్లలను జాగ్రత్తగా తీసుకెళ్లాలి

నస్పూర్ : ప్రైవేట్ పాఠశాల్లో చదువుకునే చిన్నారులను ఆయా వాహనాల్లో తీసుకెళ్లే సమయంలో డ్రైవర్లు, క్లీనర్లు జాగ్రత్తలు పాటించాలని నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు సూచించారు. సీసీసీలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గురువారం స్టేషన్ పరిధిలోని పాఠశాలల వాహనాల డ్రైవర్లు, క్లీనర్లకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఎస్సై ఉపేందర్‌రావు మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లు, క్లీనర్లు చిన్న పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైవర్లు, క్లీనర్లు కచ్చితంగా సూచనలు పాటించాలని ఎస్సై ఉపేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బస్సుల డ్రైవర్లు, క్లీనర్లులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారం

నెన్నెల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కుశ్నపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు లిక్కి. శంకరయ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారం దక్కింది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అందించే అవార్డును శంకరయ్య అందుకున్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పట్టు పరిశ్రమల కమిషనర్ శైలజా రామయ్యార్‌లతో పాటు పలువురు ప్రముఖులు శంకరయ్యను ఘణంగా సన్మానించి రూ. 25 వేల నగదుతో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. కళానైపున్యంతో మగ్గంపై టస్సర్ పట్టు వస్త్రం తయారు చేస్తూ చేనేత వారసత్వాన్ని ఇప్పటికి కాపాడుతున్నందుకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న సందర్భంగా శంకరయ్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న లిక్కి. శంకరయ్య

ఆశ్రమ పాఠశాల తనిఖీ

వేమనపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా శుద్ధమైన తాగునీటిని అందించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. తరగతి గదులను, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో కుమారస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పనుల పరిశీలన

మందమర్రిటౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి సెక్యూరిటీ గార్డుల కోసం నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను గురువారం సివిల్ అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు పరిశీలించారు. గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఏరియా స్ట్రక్చర్ సమావేశంలో సెక్యూరిటీ గార్డులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీవీ రమణ పాల్గొన్నారు.

108లో ప్రసవం

భీమారం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్దికల్ గ్రామానికి చెందిన ఆలం అనిత గురువారం 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. అనితకు పురుటినొప్పులు రావడంతో భర్త సురేష్ అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108లో తరలిస్తుండగా ఆరేపల్లి వద్దకు రాగానే నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ ప్రసవం చేయడంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో మంచిర్యాలలో మాతా శిశు కేంద్రానికి తరలించారు. దీంతో కుటుంబీకులు ఈఎంటీ రమేష్, పైలెట్ మహేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



ఎస్‌ఐకి రక్షాబంధన్ కడుతున్న విద్యార్థులు

మంచిర్యాలక్రైం, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అందరిని రక్షించే రక్షకభటులకు మన రక్షకులకు రాఖీ అనే నినాదంతో మంచిర్యాల పట్టణం ఎథిక్ అకాడమి విద్యార్థులు రక్షాబంధన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల డైరెక్టర్ చరణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో పోలీసు అధికారులకు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎస్‌ఐ మజారొద్దీన్, హెడ్‌కానిస్టేబుల్ దివాకర్ పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తు రాఖీ వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో గుడిపేటలోని మహాత్మజ్యోతిబాపులే బీసీ బాలుర పాఠశాల, కేంద్రీయ విద్యాలయంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పాల్గొని విద్యార్థులతో రాఖీ పండుగ ఉత్సవాలు నిర్వహించారు. బీజేవైఎం గ్రామ కమిటీ అధ్యక్షులు చౌతకాని రాకేశ్, మల్యాల రవి, శేఖర్, లగిశెట్టి కమలాకర్‌లు పాల్గొన్నారు.

కోటపల్లి : మండల కేంద్రంలోని పీఎంశ్రీ మోడల్ స్కూల్, కళాశాలలో గురువారం రాక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ ఉపాధ్యాయులు రాము, మహేష్, చంద్రమౌళి, శంకర్, లిల్లీజోయెల్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించిన సందర్భంగా విద్యార్థులు మొక్కలకు రాఖీలు కట్టి వృక్షాబంధన్ నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

జన్నారం: కలమడుగు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి విద్యార్థులతో ఒకరికొకరు రాఖీలు కట్టించి రక్షాబంధన్ గురించి వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

లింగాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రామచందర్ అన్నారు. మండలంలోని అంబేద్కర్‌నగర్, ఎంపీపీఎస్ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలలో నిర్వహించిన ఆరోగ్య శిబిరాలను గురువారం ఆయన పరిశీలించారు. వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రతలను తీసుకోవాలని ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రజనికాంత్ రెడ్డి, కేజీబీవీ ప్రత్యేకాధికారి ప్రసన్న భారతి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ఆసిఫాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): న్యాయవాది నరహరిపై కొంత మంది దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం న్యాయవాదులు బార్ అసోసియేషన్ పిలుపు మేరకు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, శ్రీనివాస్ మాటాడుతూ నరహరి కోర్టు విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో రెబ్బెన మండలం నంబాల సమీపంలో కొంత మంది దుండగులు ఆయనపై దాడి పాల్పడడం దారుణమన్నారు. ఇలాంటి వాటిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



రేషన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే హరీ్‌షబాబు

కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. స్థానిక రైతు వేదికలో గురువారంఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త రేషన్ కార్డుల కోసం గత కొన్ని నెలల నుంచి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కార్డుతో ప్రభుత్వ పథకాలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు అందజేసేట్టు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్డులు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్టు ఈ కార్డుల ద్వారా తీసుకున్న లబ్ధిదారులు బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ నూతన కార్డు దారులకు తప్పకుండా రేషన్ దుకాణాల్లో బియ్యం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మధూకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

వాంకిడి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల ల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని అద నపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. వాంకిడి మండలం ఇందాని జిల్లా పరిషత్ పాఠశా లను గురువారం ఆయన సందర్శిం చారు. వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. లక్ష్యం కోసం పాటుపడాలని తెలిపారు. ఆయన వెంట ఎంఈవో శివచరణ్ ఉన్నారు.

ఐకేపీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు

సిర్పూర్(టి), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఐకేపీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీమోద్దీన్, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం మహేష్ మాట్లాడారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, పుట్టిన బిడ్డకు తల్లి పట్టించడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కట్టెల పొయ్యితో కష్టాలు



- పొగతో ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు
- గ్యాస్ సిలిండర్లు అందక తంటాలు
- ఇప్పటికే వంట పాత్రలు, పొయ్యిల పంపిణీ

చింతలమానేపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీకి వంట గ్యాస్ వాడాలని అధికారులు గతంలోనే చెప్పినా అమలుకు నోచు కోలేదు. ఇటీవల తమ డిమాండ్లు నెరవేరాలని కోరుతూ ఇటీవల జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. తమ సమస్యలను నేరవేర్చాలని కోరారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల కష్టాలు తొలగించేందుకు కార్యాచరణ చేపట్టి ఇప్పటికే వంట పాత్రలు పంపిణీ చేయగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. దీంతో కట్టెల పొయ్యిల మీద వంటలు చేస్తున్న కార్మికులకు ఉపశమనం కలుగనుంది. దానితో పాటు ప్రతీ నెలా వేతనాలు అందజేయడంతో పాటు కూరగాయల బిల్లులు, గుడ్ల బిల్లులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడిగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్లు, పప్పు, కూరగాయలు వంటి వాటితో భోజనం అందిస్తున్నాయి.

మెస్ చార్జీలు ఇలా..

మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెస్ చార్జీల ను ఈ ఏడాది కొంత మేర పెంచారు. పెరుగుతున్న నిత్యావసరాల వస్తువులు, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని మెస్ చార్జీల ఇలా అమలు చేస్తున్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ. 6.78 చెల్లిస్తున్నారు. 6 నుంచి 8వ తరగతి వరకు రూ. 10.17 చొప్పున, 9,10వ తరగతి విద్యార్థులకు 13.17 చొప్పున చెల్లిస్తున్నారు. రోజు విడిచి రోజు పెట్టే కోడిగుడ్డుకు రూ. 6 చెల్లిస్తోంది. వేతనాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.3వేలు అందజేస్తున్నాయి. అవ్వి కూడా నెలనెలా అందజేయాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కాగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు యకుబేర్ నుంచి మినహాయించాలని కోరుతున్నారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెటనే చెల్లిం చాలని, గ్యాస్ కనెక్షన్లను ప్రతీ పాఠశాలకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 వేలకు వేతనాలు పెంచి అమలు చేయాలని కోరుతున్నారు.

995 పాఠశాలల్లో..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 995 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉండగా ఇందులో దాదాపుగా 48వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. చాలా వరకు పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్‌లు, స్టౌవ్‌లు అందుబాటులో లేకపోవడంతో చేసేదేమి లేక కట్టెల పొయ్యిల మీదే వంటలు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని పాఠశాలల్లో గ్యాస్‌స్టౌ, సిలిండర్ పంపిణీ చేసినా వివిధ కారణాలతో అవి మూలకు పడ్డాయి. దీంతో కార్మికులు కట్టెల పొయ్యిల మీదే వంటలు చేస్తుం డడంతో వంట చేసే సమయంలో వెలువడే పొగతో అవస్థలు పడుతున్నారు. అనారోగ్యం బారినపడుతున్నారు. జిల్లాలోని 745 ప్రభుత్వ పాఠశాలల్లో కనెక్షన్లు అవసరమని అధికారులు గుర్తించారు.

సిలిండర్లు అందజేయాలి..

శారద , మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు



ప్రతీ పాఠశాలలో అవసరమైన సామగ్రి ఇవ్వడంతో పాటు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాన్ని అమలు చేయాలి. నెలనెలా వేతనాలు, వంట బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇబ్బం దులు తొలగిపోతాయి.

అర్హులకు రేషన్ కార్డులు

అదనపు కలెక్టర్ డేవిడ్

ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో గురువారం ఆసిఫాబాద్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అర్హులైన వారికి రేషన్ కార్డుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించినట్లయితే విచారణ జరిపి అర్హులకు కార్డులు అందజేయ నున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, అధికారులు సాదీక్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జైనూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోచంలొద్ది కేజీబీవీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించేందుకు ఆంగ్ల మాధ్యమంలో ఎంఏ, బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు 10వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి సుమలత గురువారం ఒక ప్రకటలో తెలిపారు. పూర్తి చేసి దరఖాస్తులను కాలేజీ పని వేళల్లో కార్యాలయంలో సమర్పించాలని ఆమె సూచించారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఉట్నూరు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గురువారం అదనపు కల్టెర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవితో కలిసి ఆదివాసీ సంఘాల నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు శ్రీనివాస్, అర్జు, మారుతి, నర్సింగరావు, సుధాకర్, భీంరావు, సంతోష్, సరస్వతి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): పీవీటీజీ రైతులు ప్రభుత్వం అందిస్తున్న కూరగాయల విత్తనాలను సద్వినియోగం చేసుకుని కూరగాయల సాగుపై దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారం, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, గిరిజన సంక్షేమాధికారి రమాదేవితో కలిసి విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి రాఖీ కట్టిన మంత్రి సీతక్క



ఎమ్మెల్సీ దండే విఠల్‌కు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క

కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్‌కు గురువారం ఢిల్లీలో మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ రాఖీ పండుగ సోదరభావం పెంపొందిస్తుందని మంత్రి అన్నారు. శనివారం నిర్వహించే రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.

రైల్వే ట్రాక్ పనుల పరిశీలన

సిర్పూర్(టి), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సిర్పూర్ రేంజ్‌లోని అటవీ ప్రాంతంలో రైల్వే ట్రాక్ మూడో లైన్ పనులను ఎన్టీసీఏ అధికారిణి హరిణి పరిశీలించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల రాక పోకలకు అనుకూలంగా ఉండేందుకు ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఇటుకలపహాడ్ ప్లాంటేషన్‌ను సందర్శించి టైగర్ ట్రాకింగ్ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీసీఏ అధికారులతో పాటు కవ్వాల్ టైగర్ రిజర్వు ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, డీఎఫ్ఓ నీరజ్‌కుమార్ టిబ్రెవాల్, ఎఫ్‌డీవో సుశాంత్, బెల్లంపల్లి ఎఫ్ఆర్వో పూర్ణచందర్, ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్, రైల్వే అధికారులు, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం

కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ నల్ల కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రంగ కార్మికులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రాపెల్లి సదానందం, నాగేశ్వర్‌రావు, గడదాసు మల్లయ్య, వొడ్నాల వెంకన్న, సుదర్శన్, రామకృష్ణ, గురవయ్య, భీమయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

సామల సదాశివ మాస్టారుకు ఘన నివాళి

కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత సామల సదాశివ మస్టార్ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక పద్మశాలి కమ్యూనిటీ హాలులో ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిందం చంద్రయ్య మాట్లాడుతూ సామల సదాశివ మాస్టారు సాహిత్య రంగంలో అరుదైన ఘనత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో రాపెల్లి సదానందం, నాగేశ్వర్‌రావు, గడదాసు మల్లయ్య, వెంకన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు
ఏడు పశువులు మృతి

తిర్యాణి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖైరిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం పిడుగు పడడంతో లక్ష్మీపూర్, ఖైరిగూడకు చెందిన రైతుల ఏడు పశువులు మృతి చెందాయి. నైతం రఘు, సెడ్మకి సముద్రబాయి, ఆత్రం లింగారావు, సెడ్మకి హనుమతంరావు, వెడ్మ ప్రవీణ్, మడావి దినకర్, నైతం పొల్లులకు చెందిన పశువులు మృ తి చెందాయి. అధికారులు ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

ఇద్దరికి గాయాలు

కౌటాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం బోదంపల్లి గ్రా మానికి చెందిన అభి, మల్లేష్ అనే వ్యక్తులకు పిడుగు పాటుతో గాయాలయ్యాయి. వీరిలో మల్లేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వీరిద్దరు ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా ఉరుములు మెరుఉకులతో కూడిన వర్షం పడడంతో వర్షానికి వీరు ఇంట్లోకి వెళ్తున్న క్ర మంలో సమీపంలో పిడుగు పడడంతో అభి చేతికి, మల్లేష్‌కు గాయాలుకు గాయాలు అయ్యాయి. వీరిని కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

నలుగురికి అస్వస్థత

కెరమెరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకర్ర గ్రామంలో గురువారం పత్తి చేనులోయూరియా చల్లుతున్న క్రమంలో పిడుగు పడడంతో గ్రామానికి చెందిన రాము, శ్రీకాంత్, శంకర్, సురేష్ అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్థులు వారిని కెరమెరి పీహెచ్‌సీకి తరలించారు.

ఆరోపణలు అవాస్తవం

సిర్పూర్(టి), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆరె కులస్తులపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పలువురు అన్నారు. స్థానికంగా గురువారం పలువురు మాట్లాడారు. సిర్పూర్(టి) మండలంలోని నవేగాం గ్రామానికి చెందిన ఎల్ములే కిశోర్ వన్యప్రాణులు సంరక్షణకు సహకరిం చడంతో ఇటీవల అటవీ శాఖ తరఫున అవార్డు అందుకోవడంతో ఆరె కులస్తులపై పలువురు ఆరోపణలు చేస్తున్నారని ఆరె కులస్తులు కిశోర్, నానాజీ, తదితరులు అన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ఆరె కులస్తుడు కిశోర్‌కు అవార్డు రావడంతో జీర్ణించుకోలేక తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలోని శానిటే షన్, పేషంట్, సెక్యూరిటీ సిబ్బంది వేతనాలు చెల్లిం చాలని కోరుతూ గురువారం విధులు బహిష్కరించారు. ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ ఆధ్వర్యంలో సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్, పెండింగ్ ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బోగె ఉపేందర్ మా ట్లాడుతూ వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు జమ చేయని ఏజెన్సీ కాంట్రాక్టర్ శ్రీకాంత్‌పై అనేక సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ నిర్వహకులు గత కొన్నేళ్లుగా జిల్లా వ్యాప్తంగా పలు ఆసుపత్రుల డబ్బులైన పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము జమ చేయకపోవడంతో సిబ్బందికి భద్రత కరువైందన్నారు. ఏజెన్సీ నిర్వహకులు, కాగజ్‌నగర్‌లో ఆసుపత్రి సూరింటెండెంట్ కేశవరావు కుమ్మక్కై పేద కార్మిక కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తుందన్నారు. కోట్లాది రూపాయల పీఎస్, ఈఎస్ఐ, వేతనాల డబ్బుల స్కాం జరిగినా కూడా ఉన్నతాధికా రులు పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయలు సొంతా నికి వాడు కున్నట్లు ఆరోపణలున్న ఏజెన్సీల నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది రాము, ఇమ్రాన్, సాయి, తిరుమల, మీనాక్షి, పుష్ప, రాజేష్, నరేష్, భాగ్య, శారద, నిర్మల, మునేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

సిర్పూర్(యు), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు అన్నారు. మండలంలోని పాముvాడ గ్రామ పంచాయతీ పరిధిలోగల చిలాటిగూడలో మంజూరైన మినీ అంగన్‌వాడీ భవనం పనులకు గురువారం ఆయన భూమి చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందన్నారు. ప్రజల సంక్షేమ కోసం అభివృద్ధి పనులు చేపడుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోంబాయి, గ్రామస్థులు ఉయిక జైతు, కుమ్ర శంకర్, జుంగానక కృష్ణ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం నిర్వహించేందుకు అనుమతించాలి



మాట్లాడుతున్న ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కనక యాదవ్‌రావ్

జైనూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జైనూర్‌లో శనివారం ఆదివాసీ దినోత్సవం నిర్వహిం చేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్ డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ యార్డులో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల పరిధిలోని ఆదివాసీలు జైనూర్‌లోనే ఆదివాసీ దినోత్సం నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో అనుమతి కోసం అధికారులకు దరఖాస్తు ఇస్తే ఇక్కడ కుదరదని చెబుతున్నారని చెప్పారు. ఒక వేళ నిర్వహిస్తే కేవలం 7,8 మంది మాత్రమే హాజరవ్వాలని సూచిస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి జైనూర్‌లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చేలా చూడాలని కోరారు. సమావేశంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మడావి మధురాజ్, ప్రధాన కార్యదర్శి ఆత్రం అర్జున్, సోషల్ మీడియా కన్వీనర్ జుగునాక ధర్మేందర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మడావి మనోహర్, నాయకులు నాగోరావ్, ఆత్రం మోతిరాం, ఆడ సోనేరావ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలు లేక ఇళ్లలోకి చేరుతున్న వరదనీరు



బెజ్జూరులో ఇంట్లోకి చేరిన వర్షపు నీరు(ఫైల్)

బెజ్జూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండల కేంద్రంలో సమస్యలు పేరుకుపోయాయి. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీల నిర్మాణం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా మురికి కాలువలు ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారుల చుట్టు తిరుగుతున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో వర్షాకాలంలో వారు పడుతున్నా అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పేరుకే మండల కేంద్రమైనా ఇక్కడ అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గతంలో మండల కేంద్రంలో ప్రధానరోడ్డు విస్తరణ చేపట్టారు. కానీ రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువల నిర్మాణం మాత్రం చేపట్టలేదు. వర్షాకాలంలో వర్షాలు కురిసినప్పుడల్లా వరద నీరు పూర్తిగా ఇళ్లలోకి చేరి ఇంటి సామగ్రి పూర్తిగా తడిచిపోతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వరద నీరు రోడ్డుపై ప్రవహించి ఇళ్లల్లోకి వస్తోందని దీంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. మండల కేంద్రంలోని సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని వాపోతున్నారు. పంచాయతీల పదవీ కాలం పూర్తి కావడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుందని, వారు గ్రామాల వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.